విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి
మంగళవారం 27 మే 2025



# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి....



పుట్టపర్తి, మే 26 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే 21,2025 నుండి జూన్ 21, 2025 వరకు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న బుధవారం పుట్టపర్తి పట్టణమునందు జరుగు పర్యాటక శాఖ యోగా దినోత్సవం కార్యక్రమాన్నివిజయవంతంచేయాలని పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తి ఆర్ డి ఓ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో కార్యక్రమం నిర్వహణపై సమన్వయసమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ బుధవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ యోగా దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని,ప్రజలు,ప్రజాప్రతి నిధులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య ఉద్యోగ సిబ్బంది,స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు తదితరులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగాపాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా పర్యాటక యోగా దినోత్సవంసందర్భంగాచేపట్టవలసిన పనులపై డి ఆర్ డి ఏ, మెప్మా, క్రీడ అభివృద్ధి సంస్థ,మున్సిపల్, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్సీ బీసీసంక్షేమశాఖలు,బ్యాంకర్స్,
డ్వామా బ్యాంకర్లు,అధికారులతో ఆర్ డి ఓ సమీక్షించారు.

ఈసందర్భంగాఆర్డీవోమాట్లాడుతూ యోగా సాధన వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని, మానసిక ఒత్తిళ్లు సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని,శరీరఉల్లాసంఉత్సహానికియోగఎంతగానోదోహదపడుతుందని తెలిపారు.

ఈ విషయాలను ప్రతి ఒక్కరూ గమనించి యోగా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగానంద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు తీసుకొచ్చినని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే యోగా పై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆర్డిఓ పేర్కొన్నారు.

విద్యా గిరి రోడ్డుపై బుధవారం ఉదయం వేదిక ఆసనాల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు, డ్రోన్ ఏర్పాటు, పార్కింగ్, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టే విధంగా అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయాలి అన్నారు.

ఈ సమావేశంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయకుమార్, డిఆర్ డి ఏ పిడి మరియు ప్రోగ్రాం కన్వీనర్ నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఉదయభాస్కర్, డ్వా మా పిడి విజయానంద్, డి ఎం హెచ్ వో డా.ఫిరోజ్ బేగం, డిడి సాంఘిక సంక్షేమ శాఖ శివరంగ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఎల్ డి వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో చిక్కుకున్న ధర్మవరం యువకుడికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆపన్నహస్తం




ధర్మవరం, మే 26 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణానికి చెందిన యువకుడు సయ్యద్ ఫారూక్ ఇటీవల ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన సంగతి విదితమే. పుట్టపర్తికి చెందిన ఓ ప్రయివేట్ ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం నమ్మకంతో వెళ్లిన ఫారూక్ అక్కడ తీవ్రమైన మానవతా సంక్షోభంలో చిక్కుకున్నారు. గృహ శ్రమ పనులకు బలవంతంగా నెట్టివేయబడి, ఆహారం, నివాసం లేకుండా, జీతాలు లేని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని సమాచారం. అత్యంత బాధాకరంగా, ఫారూక్ పాస్‌పోర్టు కూడా స్వాధీనం చేసుకుని, స్వేచ్ఛను హరించారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఫారూక్, మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు గారితో వీడియో కాల్ ద్వారా తన పరిస్థితిని వివరిస్తూ సహాయం కోసం వేడుకున్నారు. ఇది చూసిన వెంటనే హరీష్ బాబు గారు తీవ్ర ఆవేదనకు లోనై, తక్షణమే స్పందించి పరిస్థితిని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి తెలియజేశారు. సత్యకుమార్ యాదవ్ గారు ఈ విషయాన్ని అత్యంత మానవతా దృక్పథంతో తీసుకొని, తక్షణమే కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తివర్ధన్ సింగ్ గారికి అధికారిక లేఖ రాశారు. ఈ లేఖలో మంత్రి గారు మూడు కీలక అంశాలను పేర్కొన్నారు, ఫారూక్ గారి ప్రాణ భద్రతను కాపాడాలి, అతని పాస్‌పోర్టును తిరిగి అందజేసి, భారత దౌత్య కార్యాలయం ద్వారా నిరంతర కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలి, భారతదేశానికి అతని తిరుగు ప్రయాణాన్ని తక్షణమే వేగవంతంగా పూర్తి చేయాలని. ఈ చర్యలతో పాటు, బాధితుని కుటుంబ సభ్యులను కలిసి భరోసా కలిగించిన హరీష్ బాబు గారు, ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ దృష్టికి ఈ విషయం చేరిన నేపథ్యంలో ఫారూక్ గారిని స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన ప్రక్రియలు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ పరిణామం బీజేపీ నేతలు భారతీయుల హక్కుల పరిరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో స్పష్టంగా తెలుస్తోంది. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఓ సామాన్య యువకుడి విజ్ఞప్తిని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుని, రాష్ట్ర మంత్రివరకూ తీసుకెళ్లిన హరీష్ బాబు గారి చొరవ ప్రజల్లో ప్రశంసనీయం అయింది. ఇది మనమంతా మానవతా దృక్పథంతో నిలబడవలసిన సందర్భం. విదేశాల్లో బాధపడుతున్న తెలుగువారి పట్ల ప్రభుత్వ సహకారం కొనసాగుతుందని, బీజేపీ నాయకులు ప్రజల పక్షాన ఎప్పుడూ నిలబడతారని ఈ ఉదంతం మరోసారి రుజువు చేస్తోంది.

## కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపు రాజకీయాలు

- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ దారుణం
- అక్రమ కేసులకు భయపడం.. న్యాయ పోరాటం చేస్తాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, మే 26 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. అధికారం ఉందని అక్రమ కేసులు పెడుతూ పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులందరినీ అరెస్ట్ చేస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అక్రమ అరెస్టులు, కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## కలెక్టర్ తో కలిసి ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి



తాడిపత్రి, మే 26 (అనంత ప్రభ)

(26/05/2025) అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యల పై 200 పైగా అర్జీలను స్వీకరించారు.

ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాము.

గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీసర్వేల కారణంగా గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## శ్రీ గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 26 (అనంత ప్రభ)

వచ్చే నెలలో మొదలవనున్న శ్రీ గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాల గురించి అనంతపురం పార్లమెంటు సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీ నారాయణ కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఎల్.ఈ.డి. సైన్ బోర్డ్స్ మరియు ఎల్.ఈ.డి. స్క్రీన్స్, అలాగే బారికేడ్ లు ఏర్పాటు చేయాలి. భక్తులకు నీటి సమస్య రానీయకూడదని పేర్కొన్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్టుగా నీటిని తోడే విద్యుత్ మోటార్లు, పైప్ లైన్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ వీధి దీపాలు, డస్ట్ బిన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు లో చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పారిశుద్ధ్య పనులు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు మరియు అన్ని సౌకర్యాల ఏర్పాట్లపై అధికారులకు తెలియజేశారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గూగుడు గ్రామాన్ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దత్తకు తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ గూగూడు గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బస్టాండ్ శాంక్షన్ చేసినందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,అన్ని శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన హరీష్ బాబు



ధర్మవరం, మే 26 (అనంత ప్రభ)

ధర్మవరం ఎన్డీఏ (బీజేపీ) కార్యాలయంలో సోమవారం ఒక విశిష్టమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యులు మరియు కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సూచనల మేరకు విద్యా రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో కళాశాలలు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే, విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ఫీజుల విషయంలో కొంత వెసులుబాటు చూపించే దిశగా యాజమాన్యాలు చొరవ చూపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని, నాణ్యతతో కూడిన బోధన, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో ప్రతి విద్యా సంస్థ తమ వంతు పాత్రను పోషించాలని, విద్య ద్వారా సమాజానికి సేవ చేయడంలో భాగస్వాములవ్వాలని హరీష్ బాబు ఆకాంక్షించారు. సమావేశంలో పాల్గొన్న కళాశాలల ప్రతినిధులు ఈ సూచనలను హర్షంగా స్వీకరించి, ప్రభుత్వంతో కలిసి విద్యా ప్రమాణాల పెంపుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు

## రైతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన హాండ్స్ సంస్థ కోఆర్డినేటర్ నాగలక్ష్మి




కూడే,రు మే 26 (అనంతప్రభ)
కూడేరుమండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామ పంచాయితీ సచివాలయంలో హాండ్స్ సంస్థ ప్రతినిధి నారాయణస్వామి ఆధ్వర్యంలో అగ్రోఫారెస్ట్రీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి నారాయణస్వామి రైతులతో మాట్లాడుతూ మామిడి,చిని, నేరేడు,నిమ్మ వంటి పండ్ల మొక్కలు సంస్థ ద్వారా ఉచితంగా రైతులకుపంపిణీ తెలిపారు, బోరు డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడింది.అలాగే మహాగని, ఎర్రచందనం, టేకు వంటి విలువైన వాణిజ్య సంబంధమైన వృక్షాల మొక్కలు కూడా అందుబాటులోఉంటాయన్నారు,రైతులు ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని, ఆయా మొక్కలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే.హనుమంత రెడ్డీ ,హ్యాండ్స్ సంస్థ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రతినిధి హరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరులో డ్రామా కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధికి ఘన సన్మానం



కూడేరు, మే 26 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో ఆదివారం రోజున డ్రామా కళాకారుల ఆధ్వర్యంలో తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ డాక్టరేట్ పొందిన జిల్లా రాష్ట్ర అవార్డుల గ్రహీత విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న ను ఘన సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ వికలాంగుల కోసం నిరుపేదల కోసం గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు వికలాంగుల యొక్క సమస్యలను, మరియు పేదల యొక్క సమస్యలు తెలుసుకొని వికలాంగుల అండగా నిలవాలని సంకల్పించి వికలాంగుల పట్ల ఎన్నో ఉద్యమాలతో తన బానిని ప్రభుత్వానికి వినిపించి నిరంతరం వికలాంగుల పట్ల సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్న విహెచ్పిఎస్ పెద్దన్న ను కళాకారులు అభినందించారు.

## రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవడం అన్నది నిరంతర ప్రక్రియ,సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు




కూడేరు, మే 26 (అనంత ప్రభ)
రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవడానికి మార్గదర్శకాలను జారీచేసిన విషయం విజేతమైనని రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవడానికి గడువు అంటూ ఏమీ లేదని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు నాగలక్ష్మి అన్నారు. అర్హత ఉన్న వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె అన్నారు. దరఖాస్తులు నిరంతరంగా జరిగే ప్రక్రియేనని ప్రజలు తొందర పడాల్సింది ఏమీలేదని ఆమె అన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కూటమి ప్రభుత్వం కొత్త కార్డులు అందరికీ మంజూరు చేస్తుందని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి తెలియజేశారు.

## విశాఖపట్నంలో బేబి పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్రెడ్డి




తాడిపత్రి , మే 26 (అనంత ప్రభ)
విశాఖపట్నంలోని సీతమ్మ దారా కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో అశోక్ కుమార్ ప్రియాంక దంపతుల కుమార్తె మొట్ట మొదటి పుట్టినరోజు వేడుకల ఆహ్వాన మేరకు హాజరై ఆ చిట్టి తల్లిని ఆశీర్వదించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్రెడ్డి, విశాఖపట్నం ప్రముఖ న్యాయవాది వెంకటప్పల నాయుడు వారితోపాటు అనంతపురం జిల్లా సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షుడు కోటి గంటి నబి రసూల్

## ఫీజులు వసూ వసూళ్లు రాక గురు సాయి ఆంగ్ల పాఠశాల మూసివేత

ఉరవకొండ, మే 26 (అనంత ప్రభ)
తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు కాక నానా ఇబ్బందులు పడుతున్న శ్రీ గురు సాయి విద్యానికేతన్ మూసివేత దిశగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మండల విద్యాశాఖాధికారి దృష్టికి యాజమాన్యం తెచ్చింది. ఎంఈఓ ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి దృష్టికి తేగా ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి గురు సాయి విద్యానికేతన్ లో పిల్లల్ని చేర్చొద్దంటూ ఓ ప్రకటన విడుదల చేశారు.
ప్రైవేట్ పాఠశాలలు నడపటం కత్తి మీద సామైంది. ఒకవైపు విద్యార్థి సంఘాల నేతలు మామూళ్ల కోసం వేధించగా మరోవైపు ఫీజులు వసూళ్లు గాక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నిర్వహణ కత్తి మీద సామైంది. కొన్ని పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అయితే చిన్నచితక కాన్వెంట్ల పరిస్థితి మాత్రం అగమ్య గోచరంగా మారింది.

## కూడేరు మండల కేంద్రానికి చేరుకున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలు



కూడేరు, మే 26 (అనంత ప్రభ)
కూడేరు మండల గ్రామ రైతు సేవాకేంద్రాలకు చేరుకున్న సబ్సిడీ వేరుశెనగ ఈ ఖరీఫ్ 2025 సబ్సిడీ వేరుశెనగ సుమారు 800 క్వింటాల్లు పంపిణీ కోసం 8 రైతు సేవా కేంద్రాలకు చేరడంతో మండల తెదేప నాయకులు వేరుశనగ విత్తన నాణ్యత పరిమాణాన్ని పరిశీలించారు. (ఇందులో 2 రైతు సేవా కేంద్రాలు కమ్మూరు మరియు గొటుకూరు వచ్చిన వేరుశెనగ షెల్లింగ్ శాతం కనీస శాతం 74% కంటే తక్కువ వున్న కారణంగా వెనుకకు పంపడం జరిగింది.)
మంగళవారం సాయంత్రం లోపు మండలం లోని మిగిలిన రైతు సేవా కేంద్రాలకు వేరుశెనగ కాయలు చేరిన తరువాత పంపిణీ కార్యక్రమం ఈ వారం లోనే ప్రారంభం అవుతుంది.
సబ్సిడీ వేరుశెనగ ధర క్వింటాలుకు 9300/- రూపాయలు కాగా 40% సబ్సిడీ పోను 5580/- రూపాయలు కట్టాల్సి వుంటుంది.
0.5 ఎకరావున్న రైతుకు 1 బస్తా (ధర 1860/- రూ,,)
1.0 లోపు వున్న రైతుకు 2 బ స్థాలు( రూ,, 3620/-),2 ఎకరాలు పై వున్న రైతుకు గరిష్టంగా 3 బస్తాలు (రూ 5580/-) గా ధరను నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈఓ శైలజ, రైతు సేవకేంద్ర సిబ్బంది విహెచ్ఎ రాజ్ కుమార్, సాజియా మరియు మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, గొల్ల వెంకటేశులు, ఎద్దుల సుధాకర్, అంకే బీమా రైతులు పాల్గొన్నారు

## కౌలు రైతుల సమస్యల పరిష్కరించాలి



ఉరవకొండ, మే 26 (అనంతప్రభ:)
మండలంలోని కౌలు రైతుల అందరికీ అన్నదాత సుఖీభవ రూ, 20,000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలి.
విత్తనాలు పురుగు మందులు ఎరువులు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి వేరుశనగ విత్తనాలు ప్రతి కౌలు రైతు కు ఆరు ప్యాకెట్లు ఇవ్వాలని సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.
గ్రామాల్లో నేల కొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని,
భూమిలేని నిరుపేదలకు గతం నుండి సాగులో ఉన్నవారికే కౌలుకి ఇవ్వాలి
శ్రీరామ్ రెడ్డి సత్యసాయి వాటర్ వర్కర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఎటువంటి షరతులులే కుండా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు గ్రామ పంచనామ ఆధారంగా పది లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలన్నారు.హంద్రీ నివా కాలువ పదివేల క్యూసెక్కులు సామర్థ్యంతో వెడల్పు చేసి పిల్ల కాలువలను ఏర్పాటుచేసి చివరి ఆయకట్టు వరకు తాగు, సాగునీరు ఇవ్వాలని, లైనింగ్ పనులను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .
ఏపీ కౌలు రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడు సురేష్ ,కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, సంఘం కమిటీ సభ్యులు కౌలు రైతుల నాయకులు రామ్మూర్తి, నారాయణస్వామి, ఆంజనేయ, సుంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీవీ విలేఖరి భౌతిక గాయానికి వై. మధుసూదన్ రెడ్డి నివాలి




ఉరవకొండ, మే 26 (అనంతప్రభ:)
ఉరవకొండ నియోజకవర్గం హెచ్ఎంటీవీ జర్నలిస్టుగా పనిచేస్తున్న బోయ నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.
బోయ నాగరాజు నిన్న రాత్రి యాక్సిడెంట్ లో చనిపోయిన విషయం తెలుసుకొని. అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి. విలేకరి భౌతిక గాయానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుగా విధినిర్వహణలో ఉంటూ ఇంటికి పోతున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోండి



శింగనమల, మే 26 (అనంత ప్రభ)
ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతిని దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ సోమవారం సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఫారం పండు ప్రారంభోత్సవం మరియు ఉపాధి హామీ పనులు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గం గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ ఆదేశను సారం సింగనమల నియోజకవర్గంలో అధికారులు అత్యధికంగా కూలీలకు ఉపాధి హామీపనులు కల్పిస్తున్నారని ఉపాధి హామీ పనులను గుమ్మేపల్లి గ్రామపంచాయతీ లోజరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తది తర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండవేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకా లంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతయన్నారు . ఉపాధి హామీ పథకం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీశారు

## కడపలో జరిగే మహానాడు ను విజయవంతం చేద్దాం మాసూలు చంద్రమోహన్ రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి



శింగనమల, మే 26 (అనంత ప్రభ)
కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టిడిపి మహానాడు జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో ఘనంగా నిర్వహించే మహానాడు ను నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలిపారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు నిర్వహించడం ఇదే మొదటిసారి. ఇది ఓ ప్రత్యేకత కాగా, చంద్రబాబు 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం మరో ప్రత్యేకతన్నారు. అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొని 2024లో అధికారంలోకి వచ్చామని... ఏడాది కాలంలో అనుకున్న దానికంటే సీఎం చంద్రబాబు నాయుడు మెరుగైన పాలన అందించారని అన్నారు. ఈ సమయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర చర్చ జరగుతుందని మాసులు చంద్రమోహన్ అన్నారు.

## అరవకూరులో ఫైలేరియాసిస్ పై నైట్ బ్లడ్ సర్వే నిర్వహించిన వైద్య అధికారులు



కూడేరు, మే 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో నందు పైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధి పై జిల్లా మలేరియా ఆఫీసర్ వారి ఆదేశాలు మేరకు కూడేరు వైద్యధికారి వారి అనుమతి తో (నైట్ బ్లడ్ సర్వే) రక్త పూతలు తీయడం జరిగినది. ఈకార్యక్రమానికి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య సూపర్ వైజర్స్ నూరపాషా, శ్రీధర్ మూర్తి,రవీంద్ర మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కూడేరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వహించిన గ్రంథాలయ అధికారిని



కూడేరు, మే 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో నందు పైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధి పై జిల్లా మలేరియా ఆఫీసర్ వారి ఆదేశాలు మేరకు కూడేరు వైద్యధికారి వారి అనుమతి తో (నైట్ బ్లడ్ సర్వే) రక్త పూతలు తీయడం జరిగినది. ఈకార్యక్రమానికి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య సూపర్ వైజర్స్ నూరపాషా, శ్రీధర్ మూర్తి,రవీంద్ర మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కూడేరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వహించిన గ్రంథాలయ అధికారిని



కూడేరు, మే 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో నందు పైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధి పై జిల్లా మలేరియా ఆఫీసర్ వారి ఆదేశాలు మేరకు కూడేరు వైద్యధికారి వారి అనుమతి తో (నైట్ బ్లడ్ సర్వే) రక్త పూతలు తీయడం జరిగినది. ఈకార్యక్రమానికి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య సూపర్ వైజర్స్ నూరపాషా, శ్రీధర్ మూర్తి,రవీంద్ర మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కడప మహానాడుకి సర్వం సిద్ధం.. - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ, మే 26 (అనంతప్రభ:)
మంగళవారం నుంచి 3రోజులుపాటు కడపలో జరగబోయే పసుపు పండుగ మహానాడు సభా ప్రాంగణాన్ని సహచర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,టిడిపి నాయకులు,మహానాడు కమిటీ సభ్యులతో కలిసి ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ పరిశీలించారు.
మహానాడుకి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్నివిధాలా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. కానీ ఎరుగని రీతిలో నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరవుతారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## కళా విహీనం కళాశాల కళాక్షేత్రం



ఉరవకొండ, మే 26 (అనంత ప్రభ)
స్థానిక కరి బసవ స్వామి ప్రభుత్వ హైస్కూల్ కళాశాల ఆవరణంలో ఉన్న కళాక్షేత్రం కళావిహీనమైంది. కళాక్షేత్రం చుట్టూ లోపల బయట అపరిశుభ్రత తాండవిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథులే కరువయ్యారు.
- ప్రధానోపాధ్యాయులు కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు లెక్చరర్లు రోజు కళ్ళప్పగించి చూస్తుంటారు అయినా పట్టించుకోవటం లేదు.
- వచ్చామా వెళ్ళామా జీతం పొందామా అనే మూడు సిద్ధాంతాలను మాత్రం క్రమం తప్పకుండా వారు ఆచరిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతపై నిత్యం భూకదంపుడు ఉపన్యాసాలు పాఠాలు చెప్పే బోధకులు ఆచరించటం లేదు. పాఠశాలలు దేవాలయాలతో సమానం అనే సామాజిక స్పృహ కళాశాల, హైస్కూల్ బోధకుల్లో బొత్తిగా లేకుండా పోయింది.కనీస విద్యార్థులు విద్యార్థి సంఘ నేతలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సైతం నిద్ర మత్తులో జోగుతున్నారు. యథా రాజా తథా ప్రజా అన్నచందంగా మారింది- కనీసం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ అభివృద్ధి కాముకులు స్పందించి పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.







## అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

## భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపల్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపల్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు

జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.
భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.
రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.
ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.
తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.



డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

## శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.



కావాల్సిన పదార్థాలు
శెనగపిండి - ఒక కప్పు
పాల పొడి - పావు కప్పు
నెయ్యి - అర కప్పు
కొబ్బరి తురుము - అర కప్పు
పంచదార పొడి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు

తయారీ ఇలా

1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మారుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.

శెనగపిండి ఉపయోగాలు...

శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

## టేస్టీ టమాటో పులావ్, పిల్లలకు బెస్ట్ ఫుడ్

టమోటాలతో సింపుల్ గా చేసే వంటకాలలో టమోటా పులావ్ ఒకటి. దీని రుచి అదిరిపోతుంది. పిల్లలకు ఇది బెస్ట్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. లంచ్ బాక్సుకు ఇది మంచి రెసిపీ. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మంచి ఫుడ్ ఇది. వండడం కూడా చాలా సులువు. అరగంటలో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తింటే ఫుల్ మీల్స్ తిన్నట్టే ఉంటుంది. అది కూడా వేడివేడిగా తింటే ఆ రుచే వేరు

కావాల్సిన పదార్థాలు, బాస్మతి బియ్యం - రెండు కప్పులు
టమోటా ముక్కలు - ఒక కప్పు,ఉల్లిపాయ - ఒకటి
నెయ్యి - రెండు స్పూనులు, కారం - ఒక స్పూను
పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర తరుగు - నాలుగు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు
కరివేపాకులు - గుప్పెడు, జీడిపప్పులు - ఎనిమిది
అల్లం తరుగు - ఒక స్పూను, వెల్లుల్లి తరుగు - ఒక స్పూను
పచ్చిమిర్చి - రెండు, గరం మసాలా - ఒక స్పూను

తయారీ ఇలా

1. బియ్యం బాగా కడిగి పొడిగా వచ్చేలా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. కాస్త నూనె వేసి వండితే అన్నం పొడిగా వస్తుంది.

2. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి.

3. టమాటో ముక్కలు వేసి కలపాలి. మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.

4. పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అన్ని ఉడికాక గరం మసాలా పొడి వేయాలి.

5. అందులో ఒక స్పూను నెయ్యి కూడా వేస్తే మంచి టేస్టు వేస్తుంది.

6. అందులో వేయించిన జీడిపప్పులు, కొత్తిమీర తరుగు కూడా వేసి కలపాలి.

7. ఇప్పుడు ఉప్పు కూడా వేసి బాగా కలపాలి.

8. స్టవ్ కట్టేసి అందులో ఉడికిన అన్నాన్ని వేసి కలపాలి. కలిపేటప్పుడు ముద్దయ్యేలా కాకుండా పొడిపొడిగా కలపాలి.

9. అంతే టమోటా పులావ్ రెడీ అయినట్టే.

టమోటా ప్రయోజనాలు...

1. టమోటాలు చర్మం, జుట్టుకు ఎంతో మంచివి. ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది.
2. మధుమేహులు టమోటాలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో ఉండే క్రోమియం ఉండడం వల్ల చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
3. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది.
4. ఇందులో ఉండే లైకోపీన్ ప్రొస్టేట్, పొట్ట, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇది అడ్డుకుంటుంది.



# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?

9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని బిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయిన్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి



రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సంసన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్ధా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయత్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్ధవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్ధాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్ధా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్ధాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్ధా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..

లు అనుకోదు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com